హర హర మహాదేవ

- శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు
- ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసిన భక్తులు



విజయపురిసౌత్‌లోని శివాలయంలో జ్వాలాతోరణంలో పాల్గొన్న భక్తులు



సత్రశాల దేవస్థానంలో విశేషంగా కార్తీక పౌర్ణమి పూజలు

గురజాల : కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శైవక్షేత్రాలు శివనామస్మరణతో ఆలయాలు హోరెత్తాయి. భక్తులు తెల్లవారు జామున 4 గంటల నుంచే శివాలయాల వద్ద బారులు తీరారు. స్థానిక శ్రీరాంపురం రోడ్డులోని గంగా పార్వతీ సమేత ఇష్ట కామేశ్వరస్వామి దేవాలయం, దైద రోడ్డులోని అమర లింగేశ్వరస్వామి దేవాలయం, ముక్కంటేశ్వర స్వామి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇష్టకామేశ్వర స్వామి దేవాలయంలో లక్ష ఒత్తులతో దీపారాధన, జ్వాలా తోరణం, అఖండ జ్యోతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి గణపతి సురేష్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్నారు.

దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

గురజాల : దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోగులపాడు గ్రామంలో ఆదివారం కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం జ్వాలాతోరణ కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు అందరూ ఆనందంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల



మోర్జంపాడులోని భ్రమరాంబ సమేత బుగ్గ మల్లేశ్వరస్వామి



సత్రశాలలో న్యాయవాది రాజా రామ్‌మోహన్ రాయ్ దంపతులు, తహసీల్దార్ దంపతులు



జ్వాలాతోరణంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాసు

మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మబుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మచలమయ్య, మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, సర్పంచ్ నంద్యాల రాములమ్మ రామిరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నాగులగుడి దేవస్థానంలో జ్వాలా తోరణం

పిడుగురాళ్ల: పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో వేంచేసియున్న నాగుల గుడి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని జ్వాలా తోరణం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరై జ్వాలా తోరణంతో పాల్గొన్నారు. భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

సత్రశాలలో కార్తీకపౌర్ణమి ప్రత్యేక పూజలు

సత్రశాల(రెంటచింతల): కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని అతిపురాతనమైన ప్రముఖ శైవక్షేత్రాలలో ఒకటైన సత్రశాలలో వేంచేసిన గంగా భ్రమరాంబికా సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలోని స్వామివారిని ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకులు చిట్టేలా శివశర్మ నేతృత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, గణపతి, రుద్ర హోమాలు నిర్వహించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయవాది డి.రాజా రామ్‌మోహన్‌రాయ్ దంపతులు, తహసీల్దార్ పుల్లారావు దంపతులు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి దంపతులు దేవస్థానంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్ఫటికశివలింగం వద్ద, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని చైర్మన్ బ్రహ్మారెడ్డి సన్మానించారు. వారు మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన ఎంతో పురాతనమైన మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకోవడం వలన ప్రశాంతమైన జీవితం లభిస్తుందన్నారు. రెంటచింతల వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం భక్తజన మండలి వారు ప్రదర్శించిన కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 2 వేల మంది భక్తులకు, మాలధారులకు మహాన్నదానం చేశారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, ఈవో బుర్రి నెమలిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బి.శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు..

రెంటచింతల: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



రెంటచింతలలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సత్యనారాయణస్వామి వ్రతం

స్థానిక సుబ్బన్నతోట కాలనీలోని అలమేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అర్చకులు ఓరుగంటి మారుతీశర్మ నేతృత్వంలో సామూహిక రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామివా వ్రతం వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

విజయపురిసౌత్: కార్తీక పౌర్ణమి వేడుకలను విజయపురిసౌత్‌లోని శివాలయం, సీతారామాలయం దేవాలయాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవాలయాలలో లక్ష ఒత్తుల దీపార్చన, జ్వాలా తోరణం జరిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులు కృష్ణానదిలో స్నానమాచరించి భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపట్టారు. ఆయా దేవాలయాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

మాచవరం: కార్తీకపౌర్ణమి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కార్తీకమాస పూజలు ఘనంగా నిర్వహించారు. పలు శివాలయాల్లో మహాదేవునికి పూజలు చేశారు. ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో పూజారులు కార్తీకపౌర్ణమి పర్వదినం విశిష్టతను తెలియజేశారు. పలు చోట్ల దేవాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. ప్రజలందరు కార్తీక పౌర్ణమి దీపాల వెలుగులతో నిండి, పాడి, పంట, సుఖ, సౌభాగ్యాలతో చల్లగా ఉండాలని మహాశివుని వేడుకున్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి తిరునాళ్ల మహోత్సవం

స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాసు



ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపారాధనకు సిద్ధం చేస్తున్న దృశ్యం

దాచేపల్లి : మండలంలోని భట్రుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీనరసింహస్వామి తిరునాళ్ల మహోత్సవం ఆదివారం కన్నులపండువలా జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కృష్ణానదిలో పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి వార్షిక కల్యాణం జరిపించారు. తిరునాళ్ల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ సురేంద్రబాబు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే కాసు ప్రత్యేక పూజలు..

లక్ష్మీనరసింహ స్వామివారిని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి దర్శించుకున్నారు. మేళతాళాలతో పూర్ణ కుంభంతో పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనకి స్వాగతం పలికారు. స్వామివారికి ఎమ్మెల్యే కాసు పట్టువస్త్రాలు సమర్పించారు. దేవదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే కాసు వెంట సర్పంచ్ భూక్యా కొండనాయక్, ఎంపీటీసీ మూఢవత్ రెడ్యా నాయక్, ఉపసర్పంచ్ జగదీష్ నాయక్, డీలర్ పిచ్చా నాయక్, భూక్యా కల్యాణ్‌నాయక్, భూక్యా వెంకటేశ్వర్లు నాయక్, భూక్యా కోటేశ్వరరావు నాయక్ ఉన్నారు.

క్లుప్తంగా

కార్మికుడి భద్రతే ముఖ్యం



దాచేపల్లి : పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతే ముఖ్యమని ప్లాంట్ హెడ్ పి.లక్ష్మారెడ్డి అన్నారు. గామాలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని సాగర్ సిమెంట్స్ కర్మాగారంలో భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీల్లో విజేతలైన కార్మికులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పరిశ్రమల్లో పనిచేసే సమయంలో తప్పనిసరిగా భద్రత సూత్రలు పాటించాలని, భద్రత లేకుండా పనిచేసి ప్రమాదాల బారిన పడవద్దని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు ప్రసాద్, నందీస్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, నరసింహులు, మనోజ్‌కుమార్, సుబ్బారెడ్డి, సత్యసాయి, రామకృష్ణ, సంజయ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు పాలక మండలి కొనసాగింపు



పిడుగురాళ్ల: పిడుగురాళ్ల మార్కెట్ యార్డు పాలక మండలి కాల పరిమితి పెంచిన జీవో కాపీని మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ రమేష్‌కు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అందజేశారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పిడుగురాళ్ల మార్కెట్ యార్డు పాలక వర్గం కాల పరిమితి 6 నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం జీవోను ఇచ్చింది. అయితే ఇప్పుడు ఉన్న మార్కెట్ యార్డు చైర్మన్, వైస్ చైర్మన్‌తోపాటు డైరెక్టర్లు మరో ఆరు నెలలు పాలక మండలి కొనసాగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని మార్కెట్ యార్డు పాలక మండలి సభ్యులు మహేష్‌రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఆర్‌టీఏ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, గొట్టిముక్కల పవన్‌రెడ్డి, మార్కెట్ యార్డు కార్యదర్శి విశ్వేశ్వరరావు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

చర్చిలపై క్రిస్మస్ స్టార్స్ ఏర్పాటు



దాచేపల్లి : పల్లెల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. వచ్చే నెల 25వ తేదీన క్రిస్మస్ పండుగ నేపథ్యంలో నెల రోజుల ముందుగానే చర్చిల్లో తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగకు గుర్తుగా చర్చిలపై, వీధుల్లో క్రిస్మస్ స్టార్స్‌ను ఏర్పాటు చేశారు.

కారెంపూడిలో చర్చి పండుగ

కారెంపూడి: స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్ ప్రాంగణంలోని క్రీస్తు రాజు చర్చి పండుగ ఆదివారం వైభవంగా నిర్వహించారు. మొదట క్రీస్తురాజుకు వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. వినుకొండ రోడ్డులో క్రీస్తురాజుకు ఊరేగింపు నిర్వహించారు. విశ్వాసులు, సంఘస్తులు, కన్యాస్త్రీలు పాల్గొన్నారు. అనంతరం చర్చిలో ఫాదర్ ఎస్ ఆంతోని బాల దివ్య బలిపూజ నిర్వహించి క్రీస్తు సందేశం అందించారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు



వెల్దుర్తి: కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్క గిరిజనుడు కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు అధికారి పి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుడిపాడు చెరువు గూడెంలో జరిగిన జన్ జాతీయ గౌరవ దివాస్ గిరిజన స్వాభిమాన్ ఉత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గిరిజనుడు ఉన్నత చదువులు చదువుకొని వారి కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలన్నారు. చెంచు, గిరిజనుల కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి అనేక పథకాలను తీసుకొచ్చి వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు. మాచర్ల జెడ్పీటీసీ మండ్లి పెద మల్లుస్వామి మాట్లాడుతూ చెంచుల హక్కులను పోరాటాల ద్వారానే సాధించుకోవాలన్నారు. ప్రభుత్వం, ఐటీడీఏ, ఆర్‌డీటీ ఆధ్వర్యంలో చెంచుల కోసం అనేక పథకాలను అమలుచేస్తుందన్నారు. ఆర్‌డీటీ వారు గుడిపాడు చెరువలో ఇళ్లు లేని నిరుపేదలకు ఉచితంగా గృహాలు నిర్మిస్తున్నారన్నారు. గూడెంలో సారాను నిలిపివేయాలన్నారు. సారా వలన గిరిజనుల జీవితాలు బుగ్గిపాలవుతున్నాయన్నారు. మండలంలో 250 మంది గిరిజనులకు ఆర్‌ఓఎఫ్‌ఆర్ పట్టాలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రాజెక్టు మేనేజర్ పవన్‌కుమార్, ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి ధనుంజయ, ఏపీడీ గుండాల నాయక్, ఏఎంఓ ఎడ్యుకేషన్ పి.రామాంజనేయులు, మురికిమళ్ళ పాఠశాల హెచ్ఎం దయన్న, గుడిపాడు చెరువు మినీ గురుకులం హెచ్ఎం శీలం ముత్తమ్మ, చెంచు, గిరిజనులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సీఎం జగన్ పాలన కోరుకుంటున్నారు



నారాయణపురంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కరపత్రాన్ని అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, కౌన్సిలర్ పద్మావతి

పిడుగురాళ్ల: రాష్ట్రంలో ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కావాలని కోరుకుంటున్నారని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 24, 26 వార్డుల్లో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలకు నేరుగా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఏ ఇంటి తలుపు తట్టినా తమకు సంక్షేమ ఫలాలు అందాయని, మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే కావాలని తెలపటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెం పద్మావతి, బంగారురెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్లు సైదులు, చీదేళ్ల కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల నాగిరెడ్డి, వెన్నా శ్రీనివాస్‌రెడ్డి, ఏవీఎస్, ముక్కాల పిచ్చయ్య, వి.సాంబయ్య, బాషా, గౌస్, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

మళ్లీ జగనే సీఎం కావాలి

దాచేపల్లి : ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగనే సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వార్డు ఇన్‌చార్జి కొలా జంపాలరెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. మరోసారి జగన్ సీఎం అయితే ప్రజలకు మరింతగా మేలు జరుగుతుందని ఆశపడుతున్నారని జంపాలరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగుబండి గురువులు, నాయకులు షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైనది

రెంటచింతల: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విశిష్టమైనదని హెచ్‌డబ్ల్యూవో నూరెల్లాబేగ్ అన్నారు. ఆదివారం భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన 389 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో రాజ్యాంగ రచన సంఘం 2 సంవత్సరాల 11 నెలల 17 రోజులలో రాజ్యాంగాన్ని రూపొందించిందన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగంలో మహిళల రక్షణకు అనేక చట్టాలను, హక్కులను పొందు పరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కలివేల ప్రభుదాసు, షేక్ బాషా, ఏఎస్‌డబ్ల్యూ సుజాత, హెచ్‌డబ్ల్యూవో అరుణకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

విజయపురిసౌత్: స్థానిక ఏపీఆర్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను రాజ్యాంగ దినోత్సవం రోజు గుర్తు చేసుకోవటం అందరి బాధ్యత అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ ఎలా నెరవేర్చాలనే దానిపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సరోజిని, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రెంటచింతలలో మాట్లాడుతున్న హెచ్‌డబ్ల్యూవో నూరెల్లాబేగ్

రాజ్యాంగ విలువలు కాపాడాలి

దాచేపల్లి : రాజ్యాంగం విలువలు కాపాడాలని సీఐ సురేంద్రబాబు అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ..మహనీయులు ఎంతో ఆలోచన చేసి ప్రజలకు రక్షణగా ఉండేందుకు రాజ్యాంగం రచించారని, రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే, మాట్లాడే హక్కు ఉందన్నారు. ఎస్ఐలు శివనాగరాజు, సంధ్యారాణి, మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



దాచేపల్లిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఐ సురేంద్రబాబు



ఏపీఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో రాజశేఖర్

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గోగులపాడులో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు

గురజాల : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోగులపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో కేవలం రూ.16 లక్షలతో అభివృద్ధి చేశారని వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు సుమారు రూ.4.50 కోట్లతో పలుఅభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. చేపడతామన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి-సంక్షేమం రెండిటికి ప్రాధాన్యతనిస్తూ పాలన అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొమ్మినేని నారాయణమ్మ బుజ్జి, వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య, సర్పంచ్ నంధ్యాల రాములమ్మ రామిరెడ్డి , మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ, గ్రామ పెద్దలు తదితరులున్నారు.

రూ.3471 కోట్లతో నియోజకవర్గం అభివృద్ధి

పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గాన్ని రూ.3,471 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ... గడిచిన 54 నెలల్లో ఏపీ రంగాల్లో అభివృద్ధి చేశాం, శాశ్వత పథకాలలో, నవరత్నాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో కరపత్రం ద్వారా ప్రతి ఇంటికి తెలియజేయబోతున్నామన్నారు.



గోగులపాడు గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాసు

అంతేకాకుండా బ్రోచర్‌లో సామాజిక న్యాయం ద్వారా ఎవరికి ఎన్ని పదవులు కేటాయించామో తెలియజేయబోతున్నామన్నారు. గురజాల, దాచేపల్లి పట్టణాలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేశారు. 600 పడకలతో ప్రభుత్వ హాస్పటల్, మెడికల్ కాలేజీ 70 శాతం పూర్తి చేయటం జరిగిందన్నారు. త్వరలో హాస్పటల్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోతున్నామన్నారు. అదేవిధంగా మెడికల కాలేజీని కూడా పూర్తి చేయబోతున్నామని తెలియజేశారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు, 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన యరపతినేని శ్రీనివాసరావు ఒక్క ఇంటికి కూడా మంచినీటి కొళాయి ఏర్పాటు చేయలేదన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో ఇప్పటికే 10 వేల కనెక్షన్లు ఇచ్చామని సంక్రాంతి నాటికి మంచినీటిని అందించబోతున్నామన్నారు. గురజాల, దాచేపల్లి పట్టణాలలో మంచినీటికి టెండర్లు పిలవటం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభం కాబోతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా 57 గ్రామాలకు రూ.73 కోట్లతో జేజేఎం పనులు కూడా పూర్తి అయ్యాయన్నారు. తెలుగు దేశం హయంలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 63 కాలనీలలో లబ్ధిదారులకు ఇళ్లు కట్టించి కావాల్సిన సదుపాయాలు కల్పించబోతున్నామన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చామన్నారు. కాసు కృష్ణారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో అద్దంకి నార్కెట్‌పల్లి హైవేను తీసుకొనిరావటం జరిగిందని, దాని ద్వారా దాచేపల్లి, పిడుగురాళ్ల పట్టణాల రూపురేఖలు మార్చారన్నారు. మాచర్ల దాచేపల్లి జాతీయ హైవే తీసుకొని రావటం జరుగుతుందన్నారు. 12 సంవత్సరాలుగా అటకెక్కిన బైపాస్ రోడ్డుకు అడ్డంకులను తొలగించి ఈ సంవత్సరం చివరికల్లా పూర్తి చేయబోతున్నామన్నారు. జానపాడు రైల్వే బ్రిడ్జి రూ.53 కోట్లతో నిర్మించబోతున్నామన్నారు. రైల్వే స్టేషన్ రూ.19 కోట్లతో ఆధునీకరణ చేయబోతున్నామన్నారు. రూ.15 వందల కోట్లతో నవరత్నాల ద్వారా ప్రతి ఒక్కరి అకౌంట్లో నగదు జమ చేయటం జరిగిందన్నారు. సామాజిక న్యాయంలో తెలుగు దేశం హయాంలో ఒక్క పదవి కేటాయించలేదన్నారు. మైనార్టీలకు 6 పదువులు, ఎస్సీలకు 7 పదువులు, బీసీల్లో 8 మందికి, ఆర్యవైశ్యులలో ఐదుగురికి పదవులు వైఎస్సార్‌సీపీ ఇవ్వటం జరిగిందన్నారు. గురజాల నియోజకవర్గంలోనే తాను పోటీ చేస్తానని, ఒక్కడినే వస్తానని, జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మతో వస్తామని గతం కంటే ఎక్కువ మెజార్టీతో గెలవబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, మాజీ రాష్ట్ర ఆర్‌టీఏ కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు భవనాశి యల్లారావు, మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం మహోన్నతమైనది



మాచవరం: భారత రాజ్యాంగం ఎంతో మహోన్నతమైనదని ఎంపీడీఓ యు.బి.వరప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల విధేయత కలిగి ఉండి గౌరవించాలని, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుల ఆశయాలు నెరవేరేలా నడుచుకోవాలని పేర్కొన్నారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, సర్పంచ్ రాగిడి నరేష్, ఈఓపీఆర్‌డీ వెంగళరావు, ఏఓ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.